## జోసెఫ్‌పై చర్యలు తీసుకోవాలని జనసేన నేతల ఫిర్యాదు



యాడికి, జులై 3 (అనంత ప్రభ)

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ యాడికి మండల నాయకులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. జూన్ 29 నుంచి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో జోసెఫ్ చేసిన వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్‌ను కించపరిచేలా ఉండటంతో పాటు కుల, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఆ వీడియో సోషల్ మీడియా వేదికలపై విస్తృతంగా ప్రచారం అవుతూ ప్రజల్లో అపోహలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

అదేవిధంగా జోసెఫ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న యూట్యూబ్ ఛానెల్‌లో కూడా అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపిస్తూ, ఆయనపై చట్టప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు, కార్యకర్తలు తెలిపారు

## సాదాపురం మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి కేంద్ర పథకాలను ప్రజలకు చేరవేస్తాం" -- వెల్లాల మధుసూదన శర్మ



ఆదోని, జూలై 6 (అనంత ప్రభ)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంస్థాగత బలోపేతంలో భాగంగా కర్నూలు జిల్లాలో మండల ఇన్‌చార్జీలను నియమించారు. ఇందులో భాగంగా ఆదోనికి చెందిన బీజేపీ నాయకుడు వెల్లాల మధుసూదన శర్మను సాదాపురం మండల ఇన్‌చార్జిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన శర్మ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి తనకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తూ పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా ప్రోత్సహించారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సాదాపురం మండల అధ్యక్షుడు బి. ఉషారాజుతో కలిసి పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు

## సత్యసాయిలో కమలం బలోపేతమే లక్ష్యం: కునిగిరి నీలకంఠ



ఆదోని, జూలై 6 (అనంత ప్రభ)

సత్యసాయి జిల్లా బీజేపీ ఇన్‌చార్జిగా నియమితులైన కునిగిరి నీలకంఠను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా సేవాభావంతో పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ-స్థాయి వరకు తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మార్గదర్శకత్వంలో సత్యసాయి జిల్లాలో సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేస్తూ బూత్ స్థాయి వరకు పార్టీని విస్తరించేందుకు కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు. కునిగిరి నీలకంఠ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకులు, కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తానన్నారు. ప్రతి మండలం, ప్రతి శక్తికేంద్రం, ప్రతి బూత్ వరకు పార్టీని బలోపేతం చేయడంతో పాటు యువత, మహిళలు, రైతులు సహా అన్ని వర్గాలను బీజేపీతో అనుసంధానం చేయడం తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. పార్టీ విలువలను పాటిస్తూ ప్రజాసేవే పరమావధిగా నిరంతరం పనిచేసి సత్యసాయి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## స్వామి సేవలో రూ.2.02 లక్షల విరాళం



మంత్రాలయం , జూలై 6 (అనంత ప్రభ)

కర్నూలుకు చెందిన కమ్మరి వీరాచారి--రాధిక రాణి కుటుంబం శ్రీ స్వామివారి దేవాలయ అభివృద్ధికి రూ.1,01,116 విరాళం అందజేసింది. అదే కుటుంబానికి చెందిన విజయ్ కుమార్, విద్యాసాగర్ కార్తికేయ నిత్య అన్నదాన పథకానికి మరో రూ.1,01,116 సమర్పించారు. మొత్తం రూ.2,02,232 విరాళాన్ని స్వామివారి సేవార్థం అందించిన దాతలను దేవస్థానం అధికారులు ప్రత్యేక దర్శనంతో సత్కరించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదం, విరాళ రసీదును అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు జె. శివపుత్ర స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## కోటిగంటి జావిద్ భాష పుట్టినరోజు శుభాకాంక్షలు



తాడిపత్రి, జూలై 6 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గం తాడపత్రి పట్టణంలో నివాసం ఉంటున్న కోటి గంటి నబి రసూల్ తనయుడు కోటిగంటి జావిద్ భాష19 సంవత్సరాలు పుట్టినరోజు 03/07/2026

శుక్రవారం రోజు అల్లా రసూల్ ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖశాంతులతో మరెన్నో పుట్టినరోజు శుభాకాంక్షలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూమ నూర్ భాషాముస్లిం(దూదేకుల) సేవాసంఘంగౌరవఅధ్యక్షులు, సమచార హక్కు జిల్లాపూర్వఉపాధ్యక్షులు కోటే గంటి నబి రసూల్

తనయుడు కోటే గంటి జావిద్ భాషా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న నూర్ భాషా ముస్లిం దూదేకుల సేవా సంఘం ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ ఉపాధ్యక్షులు కార్యక వర్గ సమాచార హక్కు కమిటీ సభ్యులు గవర్నమెంట్ అధికారులు బంధుమిత్రులు అందరూ పుట్టినరోజుశుభాకాంక్షలు తెలుపుతున్నారు

## డెంగ్యూ నివారణపై విద్యార్థులకు అవగాహన, ర్యాలీ





యాడికి, జూలై 6 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నిట్టూరు సచివాలయం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డెంగ్యూ నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు విద్యార్థులకు డెంగ్యూ జ్వరం వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, నివారణ చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలు చేయడం ద్వారా డెంగ్యూ దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు డెంగ్యూ నివారణపై సందేశాలు అందించారు. అలాగే నిట్టూరు సబ్ సెంటర్‌లో ఏఎన్ఎం నిర్వహిస్తున్న ఎం.ఎఫ్ 2 డైరీని పరిశీలించిన అధికారులు, ప్రస్తుతం వర్షాకాలం కావడంతో జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ, ఏఎన్ఎం సరస్వతి, ఎం.ఎల్.హెచ్.పి హర్షిత, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## యాడికి విద్యార్థిని వర్షిణికి అరుదైన ఘనత



యాడికి, జూలై 6 (అనంత ప్రభ)

పట్టుదల, కృషి ఉంటే విజయం తప్పక వరుస్తుందనే విషయాన్ని యాడికి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని వర్షిణి మరోసారి నిరూపించింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో 95.5 శాతం మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆమె, విద్యారంగంలో విశిష్ట గుర్తింపు పొందింది. ప్రస్తుతం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలోని గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న వర్షిణి, 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ ఫలితాల్లో అద్భుతమైన మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఆమె ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు జిల్లా కేంద్రం కర్నూలులో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో హరి ఉడాన్ మెరిట్ ఎక్సలెంట్ గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వర్షిణి తల్లిదండ్రులు చంద్రమౌళేశ్వర్ రెడ్డి, పార్వతి హర్షం వ్యక్తం చేశారు. తమ కుమార్తె సాధించిన విజయం కుటుంబానికే కాకుండా యాడికి మండలానికి, ఆమె విద్యనభ్యసిస్తున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావడము సంతోషం అని తెలిపారు. ఆమె విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వర్షిణికి గోల్డ్ మెడల్ లభించడం పట్ల యాడికి మండల ప్రజలు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేస్తూ, ఇదే పట్టుదలతో ఉన్నత విద్యలోనూ మరిన్ని విజయాలు సాధించి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. వర్షిణి విజయం మండలంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు

## 8 న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతికి పెద్ద ఎత్తున కదలిరండి





కూడేరు, జూలై 6 (అనంత ప్రభ)

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న మహా గొప్ప నాయకుడు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకను జులై 8 వ తేదీ బుధవారం రోజున ఉదయం 9: 30 నిమిషాలకు కూడేరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కన వై-యస్సార్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించనున్నట్లు మండల ఎంపీపీ ఎం. నారాయణరెడ్డి, మండల వైఎ-స్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, యూత్ మండల కన్వీనర్ ఇప్పేరు బోయ కేశన్న తెలిపారు. ఈ జయంతి వేడుకకు వై-యస్సార్ అభిమానులు, కుటుంబ సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, వైసీపీ శ్రేణులు, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘం నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున కదిలి వచ్చి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనవలసిందిగా రాష్ట్ర ఎంపీపీ ల సంఘము కార్యదర్శి ఎం. నారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, యూత్ మండల కన్వీనర్ బోయ కేసన్న, నియోజకవర్గం మాజీ సర్పంచ్ లు సంఘము రంగారెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తోపుదుర్తి రామాంజినేయులు, విద్యార్థి విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంజునాథరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రామదుర్గం క్రిష్టప్ప, ఎస్టి సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, కో ఆప్షన్ మెంబెర్ సర్దార్ వలి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కులప్ప, ఎడమల ఈశ్వరయ్య, దేవరాజ్, సంగప్ప, నాగేంద్ర, శీనా నాయక్, మంగలి లక్ష్మీనారాయణ, ఈడిగ ఎర్రిస్వామి, రామన్న, అంజి, గండిసంగప్ప, మాజీ సంగప్ప, చాకలి శంకర్ మరియు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులతో పాల్గొనవలసిందిగా మనవి

## రాష్ట్రాల సరిహద్దులు దాటి హనవలు కంచు శిల్పాల ఖ్యాతి



ఆదోని, జూలై 6 (అనంత ప్రభ)

ఆదోని మండలం హనవలు గ్రామానికి చెందిన ప్రముఖ కంచు శిల్పి బసవ ఆచారి రూపొందిస్తున్న కంచు లోహ విగ్రహాలకు రాష్ట్రాల సరిహద్దులు దాటి విశేష ఆదరణ లభిస్తోంది. మొహరం పండుగ సందర్భంగా ప్రకాశం జిల్లా దొనకొండ మండలం ఇలాచెరువు గ్రామానికి చెందిన భక్తులు హనవలకు చేరుకుని ఆయన తయారు చేసిన కంచు లోహ పీర్ల దేవుళ్లను స్వీకరించి సంప్రదాయ వాద్యాల నడుమ ఊరేగింపుగా తమ గ్రామానికి తీసుకెళ్లారు. పీర్ల దేవుళ్లతో పాటు వివిధ దేవతల విగ్రహాలు, ఆలయ శిల్పాలను బసవ ఆచారి సంప్రదాయ శైలిలో అత్యంత నైపుణ్యంతో రూపొందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆలయ కమిటీలు ప్రత్యేకంగా వచ్చి విగ్రహాలను తయారు చేయించుకుంటుండటంతో హనవలు గ్రామం కంచు శిల్పకళకు నిలయంగా గుర్తింపు పొందుతోంది. నాణ్యత, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బసవ ఆచారి శిల్పాలు రాష్ట్రాల సరిహద్దులు దాటి మరింత ఖ్యాతిని సొంతం చేసుకుంటున్నాయి

## 44 మంది కి వైద్య సేవలు అందించుటకు గాను ప్రభుత్వం రీడిప్లాయ్మెంట్ కింద పోస్టింగ్స్



అనంతపురం, జూలై 6 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురము జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో ఎం పి హెచ్ ఏ (ఎఫ్ )గా పని చేస్తున్న వారికి గతంలో ప్రభుత్వం ఇన్సర్వీస్ గా స్టాఫ్ నర్స్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అట్టివారికి రిజినల్ డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ గారు కౌన్సిలింగ్ విధానం ద్వారా ప్రస్తుతం 44 మంది కి ప్రభుత్వం సర్వజన ఆసుపత్రిలోను, కమ్యూనిటీ హాస్పిటల్ ల లోను , మెడికల్ కాలేజీ లోను , వైద్య సేవలు అందించుటకు గాను ప్రభుత్వం రీడిప్లాయ్మెంట్ కింద పోస్టింగ్స్ ఇవ్వడం జరిగిందిని వారిని రిలీవ్ చేయడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తెలిపారు . ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ పోస్టులు పొందిన అభ్యర్థులు డి యం ఎచ్ ఓ ను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 18 కిలోమీటర్ రోడ్డు మరియు నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ



ఉరవకొండ, జూలై 6 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజవర్గంలోని బెలుగుప్ప మండలం బూదిగుమ్మ రామసాగరం వద్ద 91 కోట్లు రూపాయలతో 18 కిలోమీటర్ రోడ్డు మరియు నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజా చేసిన గౌరవ రాష్ట్ర ఆర్థిక ఢ ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు,అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు.

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా శిశీగనమల మండల హెడ్ క్వార్టర్ లో ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్



శింగనమల, జూలై 6 (అనంత ప్రభ)

శింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ ఆదేశ-ానుసారం84మరియు 85 బూతులలో వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమమును శిశీగనమల (ఎస్ ఐ ఆర్ ) నియోజకవర్గ పరిశీలకులు దేగల కృష్ణమూర్తి మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు సింగల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ నాయి బ్రాహ్మణ డైరెక్టర్ ఆదినారాయణ ఆయకట్టు అధ్యక్షులు సత్యనారాయణ మాసుల చంద్రమోహన్ క్లస్టర్ బండి పరశురాం కొయ్యగూర పెద్దన్న బి ఎల్ ఏ మాసుల ప్రకాష్ చెన్నయ్య మండల పరిషత్ ఏవో నాగభూషన్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొని సమీక్షించడం జరుగుతున్నది .... బి ఎల్ వో. బి ఎల్ ఏ లతో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయబడిన ఇనుమరేషన్ ఫామ్స్ యొక్క సందేహాలను విస్తరితపరుస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ..

## ఆదోనిలో మరో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలి




ఆదోని , జూలై 6 (అనంత ప్రభ)

డయల్ యువర్ ఎంపీ' కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఫోన్‌లో మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆదోనిలో మరో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయడానికి ఫీజుల పట్టికను తప్పనిసరి చేయాలని, తల్లిదండ్రుల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ ఆదోని ప్రాంతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేటు పాఠశాలల ఫీజుల అంశంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా చూ-స్తానని తెలిపారు. ఎంపీ స్పందనకు నూర్ అహ్మద్ కృతజ్ఞతలు తెలుపుతూ ఆదోని ప్రాంతానికి కొత్త విద్యాసంస్థలు రావాలని, ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట పడాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీ చేస్తున్న కృషిని అభినందించారు.



